తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
5 ఏప్రిల్ 2025
పేజీలు : 8



# డయాలసిస్ సెంటర్ ప్రారంభం

### తూప్రాన్ ఆసుపత్రికి స్కానింగ్‌తో కూడిన ట్రామా సెంటర్‌కి 5 కోట్లు మంజూరు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ

**తూప్రాన్ ఏప్రిల్4 (జనం సాక్షి)::** హైదరాబాద్ జాతీయ రహదారిలో ఉన్న తూప్రాన్ సామాజిక ప్రభుత్వ ఆసుపత్రికి రూ.ఐదు కోట్లతో స్కానింగ్‌తో కూడిన ట్రామ సెంటర్ మంజూరు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.60 లక్షల తో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించి రోగులతో మాట్లాడారు. అనంతరం వైద్యులతో కలిసి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ఆసుపత్రికి కావాల్సిన ఏర్పాట్లు సదుపాయాలను అడిగి తెలుసుకుని మంజూరు చేయనున్నట్లు చెప్పారు. తుప్రాన్ ఆసుపత్రికి ప్రస్తుతం 50 పడకలు ఉన్నాయని రోగుల సంఖ్య పెరుగుతుందని100 పడక లకు పెంచాలని మంత్రి దృష్టికి డాక్టర్ అమర్ సింగ్ తెలుపగా మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రామయంపేట్,నర్సాపూర్, వర్గల్,మేడ్చల్ సిద్దిపేట జిల్లా నాచారం చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు తూప్రాన్ ఆసుపత్రి కేంద్రంగా ఉందని ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ ఆసు పత్రులకు దీటుగా సిబ్బంది పని చేయాలని సూచించారు. అనంతరం గురు కుల పాఠశా లలో మిగతా 2లో..

# పేదలందరికీ సన్న బియ్యం

### రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 04 జనంసాక్షి**

పేద ప్రజలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలి అనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లాలోని పాన్గల్ మండలంలో రేమద్దుల, కిస్టాపూర్ తాండా, గోప్లాపూర్, అన్నారం గ్రామంలో జాతీయ ఆహార ఉత్పత్తి కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులపై ఉచితంగా నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని పంపిణీ అద్భుతమైన కార్యక్రమం అని అన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుం దని తెలియజేశారు. మండలంలో ఉన్న సమస్యలు అన్ని అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డిఆర్‌డిఓ ఉమాదేవి జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, పానగల్ తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో గోవిందరావు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**మహమ్మదాబాద్ ఏప్రిల్ 4 జనంసాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు కడుపు నింపేందుకే ప్రభుత్వం ఆలోచన,శుక్రవారం దేశయపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అధ్యక్షుడు కెఎం,నారాయణ ప్రారంభించారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ చేసిన సందర్భంగా గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు. డీలర్ రామచంద్రయ్య,కృష్ణయ్య బాలకృష్ణయ్య, గ్రామ పెద్దలు మహిళలు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉర్కొండ ఏప్రిల్ 4 జనం సాక్షి :** మండలంలోని రాచాలపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఊర్కొండపేట ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, రాచాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి , పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య ,సర్పంచ్ చెన్నయ్య , కోడెల శ్రీను , లక్ష్మారెడ్డి, కల్లు శ్రీనివాస్ రెడ్డి, మాడుగుల లక్ష్మయ్య,నరేష్ యాదవ్ , నవీన్, ఇరాటి రాజు గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు. మిగతా 2లో..

# శేష జీవితం ప్రజాసేవకు అంకితమివ్వాలి



### ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 04 జనంసాక్షి**

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ ఎప్పటికైనా తప్పదని పదవీ విరమణ అనంతరం వారి అనుభవాలను ప్రజాసేవకు అంకితమయ్యేలా చూడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణం బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న శివారెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ పొందిన శివారెడ్డి దంపతులను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు శివారెడ్డి గత 35 ఏళ్లుగా పరిచయమని పదవి విరమణ పొందిన తర్వాత ఆయన సేవలు ప్రజాసేవకు కేటాయించాలని సూచించారు.నవ సమాజ స్థాపనలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని అలాంటి ఉపాధ్యాయులు రాజకీయాల్లోకి వస్తే ప్రజా ప్రయోజన సమాజాన్ని నిర్మించవచ్చునన్నారు. జిల్లా విద్యాధికారులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక పథకం రాజీవ్ యువ వికాసం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో రూపొంది ంచిన రాజీవ్ యువ వికాసం గోడ పత్రికను శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలో ఆవిష్కరిం చారు. మంత్రి మాట్లాడుతూ ఈ పథకంపై విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అత్యాధునిక హంగులతో

# జూరాల పోలీస్ ఔట్ పోస్ట్



### జూరాల డ్యాం భద్రతకు సందర్శకులకు చెక్ పోస్ట్ అందుబాటులో ఉంటుంది

### తెలంగాణ డిజిపి డా. జితేందర్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 4 (జనంసాక్షి)**

అత్యాధునిక హంగులతో జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణంను పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని,తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,డా జితేందర్ తెలిపారు. జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ నూతన భవన నిర్మాణానికి డీజీపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గురునాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏం.రమేష్, మల్టీ జోన్ II ఐజిపి శ్రీ వి.సత్యనారాయణ, జోగుళాంబ జోన్ - 7 , డి . ఐ.జి శ్రీ ఎల్. ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌తో కలిసి భూమి పూజ నిర్వహించి శంకు స్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు. మిగతా 2లో..



## ధ్వజస్తంభ ప్రతిష్టలో ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 04 జనంసాక్షి :** గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలోని శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, కొంకి వెంకటేష్, సురేష్ గౌడ్, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

గోపాల్పేట మండల కేంద్రం హనుమాన్ల గడ్డ రామ్ నగర్ కాలనీలో గత కొంతకాలంగా ఏర్పడిన తాగునీటి సమస్యను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిష్కరించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో బోరుబావిని తవ్వించి అందుకు సంబంధించిన మోటర్, విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయించారు. శుక్రవారం నాడు ఎమ్మెల్యే బోరు బావిని ప్రారంభించారు. ఎమ్మెల్యేకి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలరెడ్డి, శివన్న, శివాలు, కొంకి వెంకటేష్, గంట వెంకట్ రెడ్డి, కొంకలి కృష్ణయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో ఉల్లిగడ్డ కొనుగోలు ప్రారంభం

**మక్తల్, ఏప్రిల్ 04 (జనంసాక్షి)**

మఖ్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డు గంజ్ లో ఉల్లిగడ్డ కొనుగోలు ప్రారంభించడం జరిగిందని మఖ్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గవినోళ్ల రాధాలక్ష్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి శుక్రవారం మంజునాథ కమిషన్ ఏజెంట్ దుకాణములో ఉల్లిగడ్డ కొనుగోలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. క్వింటాల్ కు సుమారు రూ. 900 నుండి 1200 రూపాయల వరకు ధర పలుకుతోందని తెలిపారు. ఇకపై నుండి ఉల్లిగడ్డల రైతులు ఇతర మార్కెట్‌కు వెళ్ళకుండా మన మఖ్తల్ మార్కెట్ యార్డులో ఉల్లిగడ్డల కొనుగోలు అమ్మకాలు జరపబడని తెలిపారు. మార్కెట్ యార్డు లోని కమిషన్ ఏజెంట్ వ్యాపారస్తులందరు రైతులుకు సహకరించగలమని తెలిపారు. మార్కెట్ యార్డు లో అన్ని రకాల ధాన్యములు కొనుగోలు జరుగుతుందని అన్నారు.



# పేదలందరికీ సన్న బియ్యం



**పేదోళ్ల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్‌బ్యూరో ఏప్రిల్ 04 (జనంసాక్షి) :** పేదోళ్ల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం నిజాంపేట మండల కేంద్రంలో సన్నబియ్యం పథకం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ ,సంబంధిత ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఊరుకొండ మండలంలో..** ఇప్పాపహాడ్, జకినాలపల్లి , బొమ్మరాజు పల్లి, ఉరుకొండ పేట, నర్సంపల్లి , గుండ్లగుంటపల్లి, ముచ్చర్లపల్లి తదితర గ్రామాలలో సన్న బియ్యం పంపిణీని ఎమ్మార్వో రామకోటి ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మగోని వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, దేవాలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మైనార్టీ నాయకులు అబ్దుల్ సామి, గోపీ, మాజీ ఉపసర్పంచులు చంద్రయ్య, కృష్ణారెడ్డి, రవీందర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు ఆయా గ్రామాలలో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

**సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం**

**నంగునూరు, ఏప్రిల్ 4( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, డీలర్, గ్రామస్తులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

**తూర్పు గార్లపాడు గ్రామంలో**

**రాజోలి, ఏప్రిల్ 04 (జనంసాక్షి) :** తూర్పు గార్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ దుకాణంలో పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దస్తగిరి, మండల మహిళా అధ్యక్షురాలు రాధిక, గౌండ రాజు, రాజోలి మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధీర్,గోపి, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఇంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ, డీలర్ సుజాతమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రేవల్లి మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడల పర్వతాలు



ఊరుకొండ మండలంలో..





తూర్పు గార్లపాడు గ్రామంలో ..



ఖిల్లా ఘనపురం మండలంలో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమంలో సాయి చరణ్ రెడ్డి, వనపర్తి సీనియర్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, సింగల్ విండో చెర్మన్ మురళీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ క్యామ రాజు, మజి ఎం పిపి క్యామ వెంకటయ్య, బాల కృష్ణ రెడ్డి,రామ కృష్ణ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్,యాదయ్య,లచ్చి రెడ్డి, నరేందర్ గౌడ్, తదితరులు



బిజినేపల్లి : ఖానాపూర్‌లో సన్న బియ్యం పంపిణీ



మహమ్మదాబాద్ మండలంలో..



2ఉర్కొండ మండలంలో..



నార్సింగి: శేరిపల్లిలో సన్న బియ్యం సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావ్

## అత్యాధునిక హంగులతో జూరాల పోలీస్ ఔట్ పోస్ట్



అనంతరం నూతనంగా నిర్మించే జూరాల పోలీస్ ఔట్ పోస్ట్ ప్రదేశంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సత్వర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ అమరచింత మండలం జూరాల పోలీస్ అవుట్ పోస్ట్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయమన్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి, మల్టీజోన్ -2 ఐజి, సత్యనారాయణ, జోగులాంబ జోన్ డిఐజి, ఎల్ఎస్ చౌహాన్, వనపర్తి ఎస్పీ,రావుల గిరిధర్, వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ప్రారంభం



పర్యటించిన మంత్రి విద్యా ర్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని మనోహరబాద్, మాసాయిపేట,వెల్దుర్తి కి సంబంధించిన 45 చెక్కుల 45,5220 విలువగల కళ్యాణ లక్ష్మి ,షాది ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రహదారులపై ప్రతి 35-40 కిలో మీటర్ల దూరం లోపు ట్రామ కేంద్రాలను రాష్ట్రంలో 7500 రామ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆసుపత్రి సూపర్డెంట్ అమర్ సింగ్ నాయక్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నాయకులు ఆవుల రాజిరెడ్డి,తీగల హరికృష్ణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుఆంజనేయులు గౌడ్,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నర్సారెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్షరెడ్డి,రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి మనోహరాబాద్ తూప్రాన్ పిఎసిఎస్ చైర్మన్లు వెంకట్ రామ్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి నాయకులు నేత మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ,కృష్ణ, మల్లారెడ్డి ,రవీందర్, శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కృష్ణ, ఏప్రిల్ 4 (జనం సాక్షి):**
కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాహసిల్దార్ బి వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన చివరి గింజ వరకు మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఏ ఒక్కరు కూడా దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కాబట్టి కచ్చితంగా నాణ్యమైన ప్రతి గింజలు రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అందజేసే బోనస్ పొందాలని కోరినారు. వరి ధాన్యం సంబంధించిన ధర ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు 2320 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2300 చొప్పున చెల్లించడం జరుగుతుందని, అదేవిధంగా సన్న రకం ధాన్యానికి బోనస్ కూడా 500 చొప్పున చెల్లించడం జరిగిందని వివరించారు. రైతులు ఆరుకాలం శ్రమించి కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి వెంకటేష, ఎంపీడీవో జానయ్య, ఆర్ఐ గిర్దావరి, వివో ఏ సుదర్శన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి, చెవిటోళ్ళ తిమ్మరాజు, గ్రామ సంఘం ప్రెసిడెంట్, రైతులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సదాశివపేట ఏప్రిల్ 4(జనం సాక్షి)**
తాగునీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. నియోజక వర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలతో పాటు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రత ఎక్కువగా ఉందని, పట్టణంలోని వార్డులకు తాగునీరు రావడంలేదని, నీటి సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సుదూర ప్రాంతాల గ్రామాలు, తండాల్లో నీటి సమస్యను తీర్చాలని వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సస్యను పరిష్కరించాలి కోరారు.

# ఘనంగా తెలుగు శేఖర్ జన్మదిన వేడుకలు




**జడ్చర్ల, ఏప్రిల్ 4 (జనం సాక్షి):**
తాటిపర్తి మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శి, జర్నలిస్టు తెలుగు శేఖర్ జన్మదిన వేడుకలు జడ్చర్ల పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాటిపర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మిట్ట పర్వతాలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం పర్వతాలు మాట్లాడుతూ తెలుగు శేఖర్ భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామ మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని, కరోనా సమయంలో సైతం తాటిపర్తి సేవ సమితి ఏర్పాటు చేసి గ్రామ యువకుల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని, జడ్చర్లలో గత పది సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిలో రాణిస్తూ పలు అంశాలపై కథనాలు రాస్తూ విమర్శకుల నుంచి సైతం మంచి గుర్తింపు పొందారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తాటిపర్తి యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు వంగూరు పెద్ద యాదయ్య, గ్రామ మాజీ వార్డు సభ్యులు సి.రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాల స్థల పరిశీలన

**నిజాంపేట్ ఫిబ్రవరి 4 (జనం సాక్షి )**



నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న నవోదయ పాఠశాల నిర్మాణం కోసం స్థలాన్ని తహసిల్దార్ నాగజ్యోతి నాగజ్యోతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉమ్మడి జిల్లాకు ఒకే నవోదయ పాఠశాల ఉండేదని ప్రస్తుతం ప్రతి జిల్లాలకు నవోదయ పాఠశాలలు మంజూరు అయిం దని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన నవోదయ పాఠశాలకు జిల్లాలో ఆరు స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బాచేపల్లి పరిధిలో స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్థానికులు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నవోదయ సిబ్బంది ఆర్ఐ జాన్సన్, కాంగ్రెస్ నాయకులు రాధా కిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గుమ్మడిదల తహసిల్దార్‌గా పరమేశం



**జిన్నారం ఏప్రిల్ 4(జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లాలో జరిగిన తహసిల్దార్ ల బదిలీలలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న పరమేశంను గుమ్మడిదల తహసిల్దార్‌గా నియమించారు. గుమ్మడిదలలో పనిచేస్తున్న తహసిల్దార్ గంగాభవానిని మునిపల్లి తహశీల్ధారుగా నియమించారు.

# గురుకుల ఫలితాల్లో శ్రీ వీరభద్ర విద్యార్థుల ప్రతిభ



**మునిపల్లి ఏప్రిల్ 4(జనం సాక్షి)**
మండలంలోని కంకోల్ శ్రీ వీరభద్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరై ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన జే. ఆకృతి,ఎ. హాసిని,జి. మైథిలి,పి.మనస్విని, ఎ.వైష్ణవి ,జి. సందీప్ గౌడ్,సి హెచ్. ధనుష్ కోటి, ఎం. కార్తీక్ ,జి. సాయి గణేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలలో చదవడానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ తెలిపారు. 9 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 9 మంది గురుకులంలో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా కోచింగ్ ఏర్పాటు చేసి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి గురుకుల, నవోదయ పాఠశాలల్లో ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# రాజ్యాంగ రక్షణ అందరి భాధ్యత

**- సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**

**నంగునూర్,ఏప్రిల్ 4 (జనం సాక్షి)**
ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర శుక్రవారం రోజుసిద్దిపేట నియోజకవర్గంలో నంగునూర్ మండలం నర్మెట గ్రామంలో ర జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో పాదయాత్ర ను సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజల హరి కృష్ణ మాట్లాడారు. రాజ్యాంగంను రచించిన అంబేద్కర్ పట్ల, జాతిపిత మహాత్మ గాంధీ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును విమర్శించారు. నంగునూర్ మండల అధ్యక్షులు తప్పట శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, డీసీసీ మహిళా అధ్యక్షులు లక్ష్మి, రాజబహదూర్రెడ్డి, ఎండీ. ఇమ్రాన్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాదుల. పవన్కుమార్ ,ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.






# యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దు

- ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్

**మక్తల్, ఏప్రిల్ 04 (జనంసాక్షి) :**
యువత డ్రగ్స్ కు బానిస కావద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడంతో మత్తులో వారు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యువత తప్పుదారి పట్టకుండా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ హరిశ్చంద్ర, కమిటీ మెంబర్స్ తిరుపతి, రాజేశ్వరి, అధ్యాపకులు రమేష్ గౌడ్, జహంగీర్, లింగప్ప, బాలరాజ్, లక్ష్మి కాంత్, నర్సోజి, మహేష్, సులోచన, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్




**సిద్దిపేట బ్యూరో ఏప్రిల్ 04 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సిద్దిపేట జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులుగా కిష్టపురం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అందే అశోక్, అధ్యక్షకార్యదర్శులుగా బెక్కంటి సంపత్, శివలింగు కృష్ణ, ఉపాధ్యక్షులుగా గంగాధర తిరుపతి, బోయిని రాములు, సహాయ కార్యదర్శులుగా మల్కని పార్థు, గజ్జల సురేందర్, కనకయ్య, కోశాధికారిగా మంద శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మీనుగు బాలరాజు, 11 మందితో కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన నాయకత్వం మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పనిచేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికలకు కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# జోగులాంబ దేవస్థానంలో సౌకర్యాలు మెరుగా ఉంచాలి

జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి):**
జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు సౌకర్యవంతంగా,పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్‌లోని జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి దిశానిర్దేశకంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఇటిక్యాల క్రాస్ రోడ్,మనోపాడ్, అలంపూర్ క్రాస్ రోడ్, అలంపూర్ ఫ్లైఓవర్ వద్ద పరిశీలించారు. ఈ బోర్డులను మరింత ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా పునఃరూపకల్పన చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి,ఎర్రవల్లి నుంచి అలంపూర్ జాతీయ రహదారి మార్గంలో కీలక ప్రదేశాల్లో దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పలు అంశాలపై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, ఆర్కిటెక్టు సూర్య నారాయణ మూర్తి, శ్రీ లేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే,ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి,ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, తహసీల్దార్లు ప్రభాకర్,మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలతో సమైక్యతా భావం

ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**హత్నూర ఏప్రిల్ 4 (జనం సాక్షి )**
గ్రామాలలో జాతర ఉత్సవాలు నిర్వహించుకోవడం ద్వారా ప్రజల మధ్య సమైక్యతా భావం పెంపొందుతుందని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని చిక్ మద్దూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ దేవి ఆలయం ఉత్సవాల నిర్వహణలో శుక్రవారం వారు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు.ప్రతి ఒక్కరూ ఆద్యాత్మిక చింతన కలిగి ఉండాలని భక్తి మార్గం వైపు అడుగులు వేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రారెడ్డి,చంద్రా గౌడ్,శ్రీకాంత్, వీరెందర్,శ్రీశైలం,ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతికి ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 4( జనం సాక్షి)**
సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం 5న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనాకి పూలమాలలు వేసి ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు, సమాజానికి చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల ద్వారా యువతలో సామాజిక న్యాయం, సమానత్వం పట్ల అవగాహన పెంచాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, సామాన్య ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలని విజయవంతం చేయాలన్నారు. పుష్పాంజలి కార్యక్రమంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాబూ జీవిత విశేషాలను వివరించే ఉపన్యాసాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జయంతి వేడుకలు ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా, ఆయన ఆత్మీయంగా ఆవిష్కరించిన విలువలను కొనసాగించేలా జరుపుకుందామని పేర్కొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత బరాడి శివ జన్మదిన వేడుకలు



**సదాశివపేట ఏప్రిల్ 4(జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బారాడి శివ మాట్లాడుతూ తన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. నాయకులు సత్యనారాయణ, పృథ్వీ రాజ్, తులసి, కిరణ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షుల ఎన్నిక



**కొమురవెల్లి, ఏప్రిల్4 (జనం సాక్షి)**
కొమురవెల్లి మండలానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులను అలాగే పూర్తి స్తాయి మండల కార్యవర్గాన్ని నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ప్రకటించారు నూతనంగా ఎన్నికైన అనుబంధ కమిటీల అధ్యక్షులను మండల కమిటీ కార్యవర్గ సభ్యులను జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సన్మానించారు. పార్టీ కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని రాబోయే అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా పనిచేయాలని కొమ్మూరి ప్రతాపరెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సూచించారు. కొమురవెల్లి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులుగా గొల్లపల్లి శ్రీనివాస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులుగా బొచ్చు ఎల్లయ్య మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి జహంగిర్ మండల సేవాదళ్ అధ్యక్షులుగా బుడిగె అశోక్ ,మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా దేవరాయ రాజలింగం మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాకం ప్రభాకర్ కార్యదర్శిగా సార్ల లింగం, సంయుక్త కార్యదర్శులుగా ములుగు బద్దిరాజు,శిఖ శ్రీనివాస్, కోయడ బాబులను, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా చుంచు శ్రీనివాస్‌ని నియమించారు.

# కనుల పండువగా గోమాత కళ్యాణం



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4, (జనం సాక్షి)**
ఉట్కూర్ మండలం బిజ్వర్ గ్రామంలో వెలిసిన అంబాత్రాయ క్షేత్రంలో వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గోమాత కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండువగా జరిగింది. ఈ ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులతో అంబాత్రయా క్షేత్రం పులకించి పోయింది. పీఠాధిపతులు బాల లింగేశ్వర స్వామి,పరమాత్మా నంద స్వామి,చరణ స్వామి,సంగ్రామ మహారాజ్ స్వామి,రాజయ్య స్వామి,అంబికా శివాయోగ స్వామి,దేవిశ్రీ మహారాజ్, మహానందగిరి,గోవర్ధన్ గిరి స్వాములు పంచమా సిద్ధలింగ మహాస్వామి భక్తులకు ఉపదేశిస్తు ప్రకృతికి ధర్మానికి మూలం గోవు అని గోవును రక్షిస్తే ధర్మం ప్రకృతి నిలబడుతుందని ఉద్ఘాటించారు. ఉచిత వైద్య శిబిరం లో అనేక మంది కి చికిత్సలు,పరీక్షలు నిర్వహించి విజయవంతం చేశారు. పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

**స్వామిజీలను దాతలను వివిధ పార్టీల నాయకులను సన్మానించిన ఆదిత్య పరాస్రి స్వామి**

గోమాత కళ్యాణం ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ పీఠాధిపతులను ఉత్సవాలకు సహకరించిన దాతలను స్వామి ఆదిత్య పరాస్త్రి స్వామి శాలువాలు, మేమొంటోలతో ఘనంగా సన్మానించారు. గోమాత కళ్యాణం సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రామయ్య కళ్యాణోత్సవానికి ఆలయాలు ముస్తాబు



**బిజినేపల్లి ఏప్రిల్ 4 జనం సాక్షి :**
ఈనెల 6న శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారామయ్య కళ్యాణోత్సవానికి ఆయా గ్రామాల్లోని రామాలయాలను ఆలయ వ్యవస్థాపకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు అలయానికి రంగులు వేయించడం, పందిళ్లకు అవసరమైన సామాగ్రి సమకూర్చువడం శుక్రవారం చేపట్టారు. అట్టుపల్లిలో గిరిజన దంపతులు రాత్రావత్ మాన్ సింగ్, మణెమ్మ దంపతులు, మాను నాయక్, అంజలి దంపతులు నిర్మించిన రామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు ఉచిత అన్నదానం చేపట్టనున్నట్లు నిర్వహకులు తెలిపారు. గంగారం, పాలెం గ్రామాల్లోని సీతారాముల ఆలయాలను అలయ కమిటీ సభ్యులు ఆలయాలను అందంగా ముస్తాబు చేస్తున్నారు. గంగారంలోని పురాతన రామాలయంలో నిర్వహించే కళ్యాణోత్సవానికి గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరు దేశ విదేశాల ను ంచి సైతం రావడం గమనార్హం. అలాగే బిజినేపల్లి, పాలెం, వట్టెం, నంది వడ్డేమాన్ గ్రామాల్లోని వెంకన్న ఆలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**రేవల్లి, ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండలంలోని ఏదుట్ల గ్రామంలో శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, కొంకి వెంకటేష్, సురేష్ గౌడ్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపాల్ పేటలో జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు

**రేవల్లి, ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
గోపాల్ పేట మండల కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల వనపర్తి ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు ప్రోగ్రామ్ ను కళాశాల ప్రిన్సిపల్ బి ఈశ్వరయ్య అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీమతి ప్రసన్న మేడం, హై స్కూల్ హెడ్ మాస్టర్ రాందేవ్ రెడ్డి, ఏఎస్ఐ పి. రాములు, అతిథిలుగా పంచాయత్ కార్యదర్శి బాలరాజు, ఏఈఓ నాగరాజు, ఆత్మీయ అతిథిగా గౌరవ రామరాజు యాదవ్ విచ్చేషారు. ప్రసన్న మేడం మాట్లాడుతూ మహిళా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రావడం అభినందనీయమని కొనియాడారు. అలాగే గ్రామంలోని వీధులను శుభ్రపరచడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని వారు కోరారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని తెలియజేశారు. ఏఎస్ఐ రాములు మాట్లాడుతూ విద్య ప్రాధాన్యతను వివరిస్తూ.. చదువు తోపాటు సామాజికమైన అంశాలపైన సమగ్రమైన అవగాహన కలిగినప్పుడే మహిళలు రాణించగలుగుతారని మహిళా వాలంటీర్ కి వారు సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి యువ రూపా లక్ష్మి , పోతురాజు శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.




# సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్యానికి భరోసా

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.రవీందర్ రెడ్డి**



**వీపనగండ్ల, ఏప్రిల్ 5 (జనం సాక్షి ) :**
వీపనగండ్ల మండల కేంద్రంలో అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్య తరగతి కుటుంబాలలో ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోతే కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించుకోవడానికి ఆర్థికంగా సహాయ పడడానికి ముఖ్యమంత్రి సహాయనిధి చాలా ఉపయోగకరమని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు అనారోగ్యం పాలవుతే కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవచ్చు అని అన్నారు.గ్రామంలో కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న శివ శంకర శెట్టి కి 15000/- గడ్డం మీద ఇందిరా కు 20వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. భరత్ రెడ్డి, కావలి మహేష్, ముదిగొండ గోపి, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్, వెంకట్ రెడ్డి, బాలపీరు, సంఘం వెంకటయ్య, పెబ్బేటి మహేష్ తదితరులు చెక్కులు అందజేసిన వారిలో ఉన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సురేష్



**మక్తల్, ఏప్రిల్ 04 (జనంసాక్షి)**
మక్తల్ నియోజవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌ని నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది దత్తాత్రేయ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సుప్రీం తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు

**బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, (జనం సాక్షి):**
కంచ గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీం కోర్టు నిర్ణయం విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని అన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ సంపదను నష్టపరిచే ప్రయత్నం జరుగుతుందనీ సుప్రీం కోర్టు పేర్కొంది అని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు విచారణను రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కాకుండా చెట్ల నేటికీ వేతలకు పను కోవడం దురదృష్టకరం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం అహాన్ని పక్కనబెట్టి సుప్రీం కోర్టు ఆదేశాలను ప్రభుత్వం అమలు చేయాలని హితవు పలికారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.





## కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఘన సన్మానం

**చేర్యాల మండలంలో కలిపినందుకు కృతజ్ఞతలు**

**కొమ్మూరిని సత్కరించిన కమలాయపల్లి, అర్జున్ పట్ల గ్రామస్తులు**

**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 04 :** మద్దూరు మండలం నుండి కమలాయపల్లి, అర్జున్ పట్ల గ్రామాలను పూర్తిగా చేర్యాల మండలంలో కలిపిన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజే మల్లేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొలుపుల నరసయ్య, మాజీ కొమరవెల్లి డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి, లింగంపల్లి చంద్రశేఖర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొలుపుల రాజేష్, కొలుపుల భాగ్య మల్లయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రం, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఎస్ఈగా జగదీశ్వర్‌కు పదోన్నతి

**- సన్మానించిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం**



**సంగారెడ్డి ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** పిఆర్ఎస్ ఈ గా పదోన్నతి పొంది మెదక్ వెళు తున్న టి. జగదీశ్వర్‌ను వీడ్కోలు పలుకుతూ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంగం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పి. సంగమేశ్వర్ , జిహెచ్ఎంసి అధ్యక్షులు శివ శరణ్, గౌరవ అధ్యక్షులు ధనంజయ, పృధ్వీరాజ్, మల్లికార్జున్ పాటిల్ ,కోశాధికారి గోవురాజు, ఉపాకోశాధి కారి శివ, ఉపాధ్యక్షులు సంగీశెట్టి, కార్యదర్శులు శివకుమార్, గౌలిశ్వర్, మల్లికార్జున్ శెట్టి, జగదీశ్వర్, రవీందర్, శ్రీనివాస్, మల్లన్న, జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖరరెడ్డి ఉన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎడల వనేష్ - రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కత్తుల భాస్కర్ రెడ్డి**

**సిద్దిపేట బ్యూరో ఏప్రిల్ 04 (జనంసాక్షి) :**






తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు ఇటీవల నిజాంబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సభలో సిద్దిపేట జిల్లా నుంచి ఇద్దరికీ చోటు లభించింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో అక్కన్నపేట మండలం రేగొండ గ్రామానికి చెందిన ఎడల వనేష్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కత్తుల భాస్కర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పస్య పద్మ, రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంత్రావు, సిద్దిపేట జిల్లా ఇంచార్జి కొల్లూరి రాజయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతాంగాన్ని ఏకతాటిపై నడిపించడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తూనే అనేక పోరాటాలు నిర్వహించామని భవిష్యత్తులో మరింత బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు.

# శాంతియుతంగా పండగలు జరుపుకోవాలి : డీఎస్పీ

**సదాశివపేట ఏప్రిల్ 4(జనం సాక్షి)**



రాబోయే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పండగలను ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ సత్తయ్య గౌడ్ కోరారు. శుక్రవారం సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో హిందూ, ముస్లిం,క్రిస్టియన్ మత పెద్దలలో నిర్వహించిన శాంతి సమావేశంలో సలహాలు,సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఎస్పి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ భద్రతా, బందోబస్తు పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ర్యాలీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఇరువర్గాల మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకరాలు జయభారతి మృతి

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే బండ్ల**



**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 4(జనంసాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చైల్డ్ వెల్ఫేర్,మహిళా సంక్షేమ శాఖలో పనిచేసిన జయభారతి మృతి చెందారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అధికారులు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వీపనగండ్ల, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల ప్రజా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు నాగర్ల బండ తండా కు చెందిన శారదకు రూ.24500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శు క్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి ఆర్థికంగా ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తుందని అన్నారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆర్.గోపాల్, హనుమంతు, వెంకటయ్య, భాస్కర్, ఇస్లావత్ సీతారాం, పాండు నాయక్, బద్య తదితరులు పాల్గొన్నారు. చెక్కును అందుకున్న శారద ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**బిజినపల్లి ఏప్రిల్ 4 జనం సాక్షి :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎంఆర్సి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షంషోద్దీన్ హాజరై మాట్లాడుతూ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దాలంటే చదువే ఎంతో ప్రాముఖ్యమని , తరగతి గది లోనే దేశ భవిష్యత్తు నిర్మాణాన్ని నిర్మించవచ్చని, విద్యార్థులు అందరూ బాగా చదవాలని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పి రఘునందన్ మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు వచ్చి ప్రతి సబ్జెక్టులో నిష్ణాతులై భవిష్యత్తులో మంచి సైంటిస్టులుగా ఎదగాలని విద్యార్థులను చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి . ప్రభాకర్, అలేఖ్య, బి. రాధలు ఎంఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ సెరిమోనీ

**వనపర్తి క్రైమ్ ఏప్రిల్ 04 జనంసాక్షి**

నారాయణ ఇ-టెక్నో స్కూల్, వనపర్తిలో గ్రాడ్యుయేషన్ సెరిమోనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూ కేజీ నుండి 5వ తరగతి వరకు దాదాపు 150 మంది విద్యార్థులు, తమ తదుపరి తరగతులకు పదోన్నతి పొందారు. ఈ వేడుక విద్యార్థుల విజయాలు, ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రతిబింబించేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ జిఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకుని, లక్ష్య సాధనలో ముందుకు సాగాలని సూచించారు. పోటీ ప్రపంచంలో నిలవాలంటే, నిరంతర అధ్యయనం, నైపుణ్యాల మెరుగుదల అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ భగవంత్ రెడ్డి,ఏ జి ఎం వెంకట్ రెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహకంగా మారారు. ఈ వేడుకలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇ-కిడ్స్, ఇ-చాంప్స్ కోఆర్డినేటర్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.



# బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



బిజెపి రాష్ట్ర నాయకులు సిహెచ్. రాజేందర్ రెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 04 జనంసాక్షి**
బిజెపి ఆవిర్భావ దినోత్సవం, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని, బిజెపి రాష్ట్ర నాయకులు సిహెచ్. రాజేందర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం లోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ అధ్యక్షతన బిజెపి రాష్ట్ర నాయకులు సిహెచ్. రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సిహెచ్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుంచి 13 వరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవాలు ,అటల్జీ శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలని ఏప్రిల్ 14 నుండి 25 వరక దా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పేద ముస్లింల అభ్యున్నతికై తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుపై జన జాగరణ కార్యక్రమం వన్ నేషన్ వన్ ఎలక్షన్ యోజనపై మేధావులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు పోటీలో ఉండేలాని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో వనపర్తి జిల్లా రైతాంగం, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బస్తీలు తండాలు గ్రామాలలో ప్రజలను సమీకరించి జనజాగరణ చేయాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పదేళ్ళలో ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ ప్రయాణాన్ని ప్రజలకు వివరించాలన్నారు. జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ముఖ్యఅతిథి చదువు రాజేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలన



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 04 జనంసాక్షి**
కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు , దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డితో కలిసి వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డిలు శుక్రవారం పరిశీలన చేశారు. వనపర్తి పట్టణం రాజపేట శివారులోని 73/2 సర్వే నెంబర్ లో గల ఎకరం స్థలంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. స్థలాన్ని పరిశీలించిన మంత్రి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం చాలా అనుకూలంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి సూచించారు. ఈ పార్టీ కార్యాలయం నిర్మాణంతో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు ఎంతగానో అణువుగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ తహసిల్దార్‌గా బి.అశోక్



**కొండాపూర్ ఏప్రిల్ 4(జనం సాక్షి)**
కొండాపూర్ నూతన తహసిల్దారుగా బి. అశోక్ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు విధులు నిర్వహించిన తహసిల్దార్ ఎస్తేరు అనితను వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరులో అవకతవకలు చేసినందున జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆగ్రహం వ్యక్తం చేసి నారాయణఖేడ్ బదిలీ చేసిన విషయం తెలిసిందే. కొండాపూర్ నూతన తహసిల్దారుగా బి.అశోక్ ను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం కొండాపూర్ మండలం నూతన తాహ సిల్దారుగా బీ. అశోక్, బాధ్యతలు స్వీకరించారు.

## 11న న్యాల్ కల్‌లో దివ్యాంగుల మేళా

**న్యాల్ కల్, ఎప్రిల్ 04, (జనం సాక్షి) :** నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య ఆదేశాల మేరకు న్యాల్ కల్ ఐకేపీ ఏటీఎం ధనరాజ్ ఆధ్వర్యంలో న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ నెల 11న ఉదయం దివ్యాంగులకు బస్సు పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని దివ్యాంగులు సద్వినియం చేసుకోవాలని తెలిపారు.



## జిహెచ్‌ఎం పాండురంగయ్యకు సన్మానం



**మల్దకల్ ఏప్రిల్ 4(జనంసాక్షి)**
రంగారెడ్డి జిల్లా ఇప్పుయిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య పదవి విరమణ సందర్భంగా శుక్రవారం షాద్ నగర్ సాయిరాజ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన పదవీవిరమణ సన్మానంలో మల్దకల్ హై స్కూల్ 1998 పూర్వ విద్యార్థులు పాల్గొని సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు వారి సేవలు మరువలేనివి అని పూర్వ విద్యార్థులు గత స్మృతులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బసవరాజ్, నరసింహయ్య శెట్టి, ప్రవీణ్ కుమార్ శెట్టి, ఉప్పరి తిమ్మప్ప, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూరీ జగన్నాథ్ స్వామి ఆలయంకు దాతల విరాళం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పూరీ జగన్నాథ్ స్వామి ఆలయ నిర్మాణం కొరకు భద్రాద్రి రామయ్య పౌండేషన్ సభ్యులైన పేరపళ్ళ గ్రామనికి చెందిన శ్రీమతి పిల్లికండ్ల జయశ్రీ, వెంకట్రా ములు దంపతులు 51,116 రూపాయల చెక్కును ఇస్కాన్ ప్రచారకులు నరసింహాదాస్‌కు శుక్రవారం అంద ేజేశారు. ఈసందర్భంగా దాతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తామని దాతలు చెప్పారు. కార్యక్రమంలో భద్రాద్రి రామయ్య పౌండేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, సభ్యుడు సతీష్, పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు సురేష్ కుమార్, శ్రీనివాస్, కుమ్మరి నర్సింహులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో మెరిసిన బిసి కాలనీ విద్యార్థులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, (జనం సాక్షి):**
ఫిబ్రవరి 23న నిర్వహించిన టిజిఎస్‌ఈటి-2025 ఫలితాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బిసి కాలనీ విద్యార్థులు అత్యుతమ ప్రతిభ కనబరిచారు. 11 మంది విద్యార్థులు మాధురి, అలివేలు, నిత్య, నవీన, శ్రావణి, మీనాక్షి, ప్రవీణ్, చరణ్, వినయ్, వరుణ్, మహాదేవ్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రవేశం(సీట్) పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయికుమారి, ఉపాధ్యా యులు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**వనపర్తి,ఏప్రిల్04 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలో పాన్ గల్ రోడ్డు 22వ వార్డు గణేష్ నగర్‌లో గురువారం మరణించిన నక్క శాంతమ్మ కుటుంబానికి పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు, 22వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను రూ. 5000 ల ఆర్థికసహాయం చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 22వ వార్డు ప్రముఖులు స్వామి,వాజీద్, సాయిబాబా, రాజు, చీరంజివి,శ్రీను,భరత్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా బసవరాజు గౌడ్ దంపతుల పెళ్లిరోజు

- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బసవ రాజు గౌడ్ దంపతులు 34 సంవత్సరాలు వివాహ మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, కావలి మహేష్, వెంకట్ రెడ్డి, గోపి, చంటి రాజు తదితరులు హాజరై పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రామాలయ అభివృద్ధికి విరాళం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, (జనం సాక్షి):**
నారాయణపేట మండలం అప్ రెడ్డి పల్లి రాం దేవునిగుట్ట రామాలయవభివృద్ధికి శుక్రవారం కుర్వా కేశవులు శ్రినామ నవమి సందర్భంగా 72 వేల రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 6న సీతా రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పలువురిని పరామర్శించిన మాజీలు

**వనపర్తి,ఏప్రిల్04 (జనంసాక్షి):**
మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించారు. పెద్దమందడి మండలం అమ్మపల్లె గ్రామ మాజీ సర్పంచ్ విట్టా పుల్లారెడ్డి గారు ఇటీవల మరణించిన విషయం తెలిసి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం బి.ఆర్.ఎస్ నాయకులు ప్రసాద్ సాగర్ గృహ ప్రవేశంలో పాల్గొని ప్రసాద్ నూతనంగా కొన్న కోడెలను తిలకించి అభినందిం చారు. రఘుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిలింగం,కుమార్ యాదవ్,శివారెడ్డి,రఘువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శారద విద్యామందిర్ అధినేత,ఉపాధ్యాయురాలు శ్రీమతి వి.యస్.కళావతి ఇటీవల గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుమారులు శ్రీను,మురళీ, పాండులను పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నందిమల్ల అశోక్,ఉంగ్లం తిరుమల్,నందిమల్ల రమేష్, జోహేబ్ హుస్సేన్,సునీల్ వాల్మీకి,తోట శ్రీను ఉన్నారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4, (జనం సాక్షి):**నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రాంబాబు, జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మురళి భట్టాడ్. పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్.కోరారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గొడుగుగేరి అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 6 ఆదివారం ఉదయం 9. 45 నిమిషాలకు పళ్ల హనుమాన్ మందిర్ నుండి పురవీధుల గుండా ర్యాలీ ఉంటుందని ర్యాలీ చివరకు బ్రాహ్మణవాడి రామ్ మందిర్ వద్ద ముగిస్తుందని హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై ఐక్యతను చాటి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చేన్నారెడ్డి , బజరంగ్ దళ్ జిల్లా సంయోజక వడ్ల శ్రావణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా గోరక్ష ప్రముఖ రాఘవేంద్ర, ఆకాష్, అనిల్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం సహాయ కేంద్రం ఏర్పాటు




**జోగిపేట ఏప్రిల్4 (జనం సాక్షి)**
జోగిపేట పురపాలక సంఘం పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతీ యువకుల కు స్వయం ఉపాధి కొరకు రాయితీ పై ప్రభుత్వం అందించే రుణాలకు దరఖాస్తూ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. సందేహాల కొరకు పురపాలక సంఘ కార్యాలయములో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కమిషనర్ తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీధర్ ఆర్.ఐ.నారాయణ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## తొగర్ పల్లి రేషన్ దుకాణంలో తనిఖీ



**కొండాపూర్ ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** మండల పరిధిలోని తొగర్పల్లి గ్రామంలో 8వ నంబర్ చౌక ధరల దుకాణం మండల స్థానిక తహసిల్దార్ అశోక్, తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకంలో భాగంగా లబ్ధిదారులకు సరైన పూకముతో సన్న బియ్యం అందుతుందా లేదా సరుకు నాణ్యత తూకం పంపిణీ రిజిస్టర్ విచారించారు.

# వైభవంగా సీతారాముల కల్యాణ వేడుకలు



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 4 (జనం సాక్షి )**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో సప్తమి రోజున సీతారాముల కళ్యాణం జరిగింది. సప్తమి రోజు అనేది రాజుల వారు ఆ దేవాలయం కట్టిన తర్వాత సప్తమి రోజు సీతారాముల కళ్యాణం జరుపబడినది కావున అదే ఆచార ప్రకారము గత కొన్ని సంవత్సరాల నుండి సప్తమి రోజు సీతారాముల కళ్యాణం కోదండ రామ స్వామి దేవాలయంలో జరిపించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు బుక్క వెంకటస్వామి కుమారుడు సీతారాముల కళ్యాణం సందర్భంగా వారు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కోదండ రామస్వామి కళ్యాణానికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదారులు స్వీకరించారు.

**తాటికుంటలో సీతారామచంద్రస్వామి కళ్యాణం**



**మల్దకల్ ఏప్రిల్ 4(జనంసాక్షి) :** మండల పరిధిలోని తాటకుంట గ్రామంలో శ్రీ ఆంజనేయ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ కళ్యాణోత్సవం, రథోత్సవం జరుగుతాయని చైర్మన్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**ఎల్కూరులో శ్రీ సీతా రాముల విగ్రహ ప్రతిష్ట**



**మల్దకల్ ఏప్రిల్ 4 (జనంసాక్షి) :** మండలం ఎల్కూరు గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ లక్ష్మణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం బ్రహ్మాది, యోగిని,వాస్తు, నవగ్రహ, పాలిక మండల పూజలు, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట,హెూమాలు,షోడశ స్తంభ పూజలు, జపాలు,బ్రాహ్మణ రుత్విక్వరణము,జలాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి విగ్రహ ప్రతిష్టలు అర్చకులు రమేష్ చారి ఆధ్వర్యంలో 1047 విగ్రహ ప్రతిష్టాపనలో ప్రసన్న, ప్రాణేష్,రాఘవేంద్రదాస్, ప్రద్యుమ్న వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.ఈ ప్రతిష్టా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తిలకించి తరించాలని తెలిపారు.

**ఘనంగా జోగినాథ స్వామి రతశిఖర స్థాపన**



**జోగిపేట ఏప్రిల్ 4( జనం సాక్షి)**
జోగిపేట శ్రీ జోగినాథ స్వామి రథ శిఖర స్థాపన ఘనంగా జరిగింది. శుక్రవారం స్వామి వారి రథ శిఖర గుండ్లకు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి గుట్టపై నుండి ఊరేగింపుగా గౌని చౌరస్తా వద్దకు తీసుకు వెళ్ళి గౌనీపై నుండి రథం పైన శిఖర స్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో రథోత్సవం కమిటీ అధ్యక్షులు డి శివ శంకర్ కమిటీ నిర్వాహకులు పట్లూరి శివ శేఖర్, సురేందర్ గౌడ్, రామా గౌడ్, రంగ సురేష్, చింతల సురేష్, చాపల వెంకటేశం, తమ్మలి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్**



**వీపనగండ్ల, ఏప్రిల్ 5 (జనం సాక్షి )**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలలో ఆర్థికంగా వెనకబడిన యువకులను ఆర్థికంగా బలపరచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ తెలిపారు. ఈనెల 14వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కులం, ఆదాయం, దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, బోనఫైడ్, సర్టిఫికెట్లు జిరాక్స్ పొందుపరచాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసిన ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం యువకుల కోసం ఈ పథకాన్ని అమలు చేస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యువకులకు సలహా ఇచ్చారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి,ఏప్రిల్04 (జనంసాక్షి):**
వనపర్తి జిల్లా కేంద్రంలో పాన్ గల్ రోడ్డు 22వ వార్డు గణేష్ నగర్ లో నిన్న మరణించిన నక్క శాంతమ్మ కుటుంబానికి 22 వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్వామి, వాజీద్, సాయిబాబా,రాజు, చీరంజివి,శ్రీను, భరత్, శ్రీధర్ తదితరులు వున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నంగునూరు ఏప్రిల్ 4( జనం సాక్షి)**
పాలమాకుల 132 కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తు పనులు ఉన్నందున నంగునూరు మండలంలో శనివారం త్రీ పేజీ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సిద్దిపేట టౌన్ ఏ డి ఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా జరగదన్నారు. నర్మెట్ట, ఆంక్షాపూర్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో తప్ప మిగిలిన అన్ని గ్రామాలలో మిగిలిన గ్రామాలలో సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఉదయం గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నర్మెట్ట, మైసంపల్లి, వెంకటాపూర్, అప్పలాయ చెరువు, ఆంక్షాపూర్, నాగరాజుపల్లి, ఖానాపూర్ గ్రామాలలో సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.అంతరాయం ఏర్పడుతున్నందుకు నంగునూరు మండల ప్రజలు, రైతులు, పరిశ్రమల వినియోగదారులు సహకరించాలని కోరారు.